## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:316 | బుధవారం జూన్ 18 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనకు లైన్ క్లియర్..!



175 నుంచి 225కు పెంపునకు మార్గం సుగమం..?

(బ్యూరో ఇన్చార్జ్ - అమరావతి) : ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు.. తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 134కు పెంపునకు మార్గం సుగమమైంది. దేశంలో జన గణన చేపట్టడానికి అనుమతిస్తూ సోమవారం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. పేజి 2లో

## శ్రీవేంకటేశ్వర విమానాశ్రయంగా నామకరణం చేయండి

తిరుమలకు ఐకానిక్ గా విమానాశ్రయానికి పేరు పెట్టండి
తిరుమల, తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు
కేంద్రానికి సిఫార్సు చేయాలని టీటీడీ ధర్మ కర్తల మండలిలో నిర్ణయం



2లో

# యోగా దినోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొనాలి

- ప్రతి పంచాయతీ వీలైనంత ఎక్కువ మందిని భాగస్వామ్యం చేయాలి
- యోగా మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం
- యోగా వల్ల ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవచ్చు
- ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు.. దేశ ప్రజలకు లేఖ విడుదల



(బ్యూరో ఇన్చార్జ్ - న్యూ ఢిల్లీ) : ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రజలందరూ మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలందరూ యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను విడుదల చేసి ఈ సంవత్సరం జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నామని తెలిపారు. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకమన్నారు. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ ఏడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని “యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం” అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నామన్నారు.

## గో సంరక్షణకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడదు



**కోడెలకు ప్రత్యేక శ్రద్ధ:** భక్తులు సమర్పించే కోడెల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

**నిధుల కేటాయింపు:** గో సంరక్షణ కోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడదని సీఎం స్పష్టం చేశారు.

**అప్రోచ్ పేపర్:** గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సీఎంకు అందజేశారు.

**సమావేశంలో పాల్గొన్నవారు:** మంత్రి వాకిటి శ్రీహరితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్: రాష్ట్రంలో సమగ్ర గోసంరక్షణ విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనికోసం వివిధ రాష్ట్రాల్లో విధానాలను అధ్యయనం చేసేందుకు ముగ్గురు అధికారులతో కమిటీ నియమించారు. పశుసంవర్ధకశాఖ ప్రత్యేక సీఎస్ సవ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో కూడిన కమిటీని గోసంరక్షణపై లోతుగా అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పేజి 2లో

## త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు

తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ఉపాధి హామీ పనుల జాతర ప్రారంభిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు.



మిగతాది 2లో

## అక్టోబర్ 2 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

- వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచే వారికి ‘స్వచ్ఛత’ అవార్డులు
- రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలి
- ఏడాదిలోగా రాష్ట్రంలో 3 ‘సర్క్యులర్ ఎకానమీ పార్కులు’
- విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ‘సర్క్యులర్ ఎకానమీ పార్కు ఏర్పాటు
- ‘సర్క్యులర్ ఎకానమీ’ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



సదా మీకోసం(బ్యూరో ఇన్చార్జ్ - అమరావతి) : రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచేలా.. రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మొదటగా రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయాలని, అలాగే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాలను వినియోగాన్ని పెంచాలని సూచించారు. పేజి 2లో

## విశాఖ ఉక్కు పరిశ్రమలో ప్రమాదం.. ఒప్పంద కార్మికుడి మృతి



2లో

## ఆ నిర్ణయం పామాయిల్ రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది..

కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ అయ్యారు. 2లో

### కేంద్రానికి చంద్రబాబు లేఖ



## వైకాపా ఉనికి ప్రమాదంలో పడింది

- కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలతో వైకాపా ఉనికి ప్రమాదంలో పడిందని భాజపా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు.

2లో



# సంపాదకీయం

## చరిత్ర సృష్టించిన దౌత్య విజయం

ప్రపంచంలో సుస్థిరమైన శాంతిని నెలకొల్పాలన్న పరమాశయంతో 'పంచశీలాలు' రూపొందించిన దేశం%- భారత్. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ వ్యవహారాల శాఖను తన వద్దనే ఉంచుకొన్నారు. భారతదేశ సంప్రదాయాలు, చరిత్ర, తత్త్వశాస్త్ర విధానాలను విదేశాలకు తెలియజెప్పి సమభావం, పరస్పర సహకారంతో ప్రపంచ దేశాలతో భారత్ సహజీవనం చేయాలనుకొంటున్నట్లు నెహ్రూ పలు అంతర్జాతీయ వేదికలపై నుంచి చెప్పేవారు. ఇందుకు అనుగుణంగానే ఏ దేశానికీ అనుకూలం కాని తటస్థ వైఖరిని భారతదేశం అనుసరించింది. ఏ కూటమితోనూ పొత్తు కుదుర్చుకోకుండా తటస్థంగా ఉన్న దేశాలే ప్రపంచంలో శాంతి వాతావరణాన్ని సృష్టించగలవని ప్రధాని నెహ్రూ తరచుగా చెప్పేవారు.

తొలుత నెహ్రూ అనుసరించిన విదేశాంగ విధానం విమర్శల పాల్కెంది. అనివార్యంగా సాంకేతిక పరిజ్ఞానం కోసం సోవియెట్ రష్యాతో చెలిమి చేయాల్సి రావడం వల్ల చాలాకాలం అమెరికాలోని అధికార వర్గాలు భారతదేశం పట్ల విరోధభావాన్ని ప్రకటించాయి. అంతేకాకుండా శాంతికి, ప్రజాస్వామ్యానికి మరో రూపం అంటూ పాకిస్థాన్‌ను అమెరికా భుజాలకెత్తుకొని మోసింది. అయితే.. కెన్నెడీ అధ్యక్షుడయ్యాక భారత్ పట్ల అమెరికా వైఖరి క్రమంగా మారింది. భారతదేశం అనుసరించే తటస్థ వైఖరి శక్తివంతమైనదనీ, భారతీయులు ప్రచ్ఛన్నయుద్ధంతో సంబంధం పెట్టుకోకపోయినా శాంతికి, స్వాతంత్ర్యానికి బద్ధుల్కె ఉంటారని జాన్.ఎఫ్.కెన్నడీతో సహా నాటి పలువురు దేశాధినేతలు భారత్ విదేశాంగనీతిని కొనియాడారు.

నెహ్రూ తర్వాత దేశానికి ప్రధానుల్కైన లాల్‌బహుదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ అదే పథాన్ని అనుసరించారు. ప్రపంచంలోని చిన్న దేశాలు, బలహీన దేశాలు, అభివృద్ధి చెందుతున్న తృతీయ దేశాలు.. తప్పనిసరిగా అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక సహాయం లేకుండా తమంతట తాముగా అభివృద్ధి చెందలేవు. కాబట్టి ఆనాడు మూడు శక్తివంతమైన పక్షాలుగా విడిపోయి ఉన్న ఉత్తర అమెరికా, యూరప్, సోవియెట్ యూనియన్ల సహాయ సహకారాలు పొందడం అవసరం. అయితే ఏదో ఒక పక్షంలో చేరితే, మిగతా రెండు పక్షాల నుంచి దూరం కావాల్సి వస్తుంది. కాబట్టి, తటస్థంగా ఉన్నప్పుడు ఆ పక్షాల మధ్య పరస్పరం ఉన్న వైరుధ్యాలకు సంబంధం లేకుండా ఈ దేశాలు అందరి సహాయ సహకారాలు పొందవచ్చునని 'పండిట్ నెహ్రూ' చేసిన సూత్రీకరణకు అనేక దేశాలు ఆమోదం తెలిపాయి. పండిట్ నెహ్రూ, నాటి ఈజిప్ట్ ప్రధాని నాసర్, నాటి యుగోస్లేవియా మార్షల్ టిటోల చొరవ కారణంగానే అలీన దేశాల కూటమి ఏర్పడింది. ఆ తర్వాత పలు దశాబ్దాల పాటు కూటమిలోని దేశాలు అన్ని పక్షాలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకొని, వాటి సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో ముందుకెళ్లాయి.

నెహ్రూ అనుసరించిన విదేశాంగ విధానానికి సర్వత్రా ఆమోదం లభించింది. మొరార్జీదేశాయ్, ఆ తర్వాత మళ్లీ ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, వి.పి. సింగ్, పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి నుంచి నేటి ప్రధాని నరేంద్ర మోదీ వరకు అనుసరించే విదేశాంగ నీతిలో పెద్దగా మార్పులేదు. వారందరూ కూడా నెహ్రూ బాటలోనే తటస్థ వైఖరినే అనుసరించారు. ఆ కారణంగానే నేడు భారత్ అన్ని దేశాలతో సవ్యమైన ఆర్థిక, వాణిజ్య, దౌత్య సంబంధాలను ఏర్పర్చుకోగలిగింది.

## త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి హామీ కింద రూ. 1,800కోట్ల పనులు మంజూరు చేశామని, ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తన శాఖలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర పెండింగ్ అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. నెలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ఎంపీడీవోల బదిలీలు, వాహనాల అలవెన్స్‌లకు సంబంధించిన ఫైళ్లకు రెండ్రోజుల్లో క్లియరెన్స్ వస్తుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విధానాన్ని అధ్యయనం చేసేందుకు అధికారుల్ని పంపించనున్నట్లు తెలిపారు. భవనాల నిర్మాణాల కోసం 15 రోజుల్లో టెండర్లు వేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, డైరెక్టర్ సృజన పలువురు అధికారులు పాల్గొన్నారు.




### అక్టోబర్ 2 నుంచి సింగిల్ యూజ్

## ప్లాస్టిక్ నిషేధం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని సీఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. మంగళవారం సచివాలయంలో సర్క్యులర్ ఎకానమీపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై 'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలను పరిశీలించారు. మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 'సర్క్యులర్ ఎకానమీ పార్క్'ను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లోని పార్కులను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ఉత్తమ ప్రదర్శనకు 'స్వచ్ఛత' అవార్డులు**

నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. వ్యర్థాల నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వాళ్లకు ప్రోత్సాహకంగా 'స్వచ్ఛత' అవార్డులను వచ్చేఏడాది అక్టోబర్ 2 నుంచి ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, పాఠశాలలు-కళాశాలలు, బస్టాండ్లు, ఆస్పత్రులు, ఎన్జీవోలు, వివిధ ఆర్గనైజేషన్ల వారీగా అవార్డులు ఇవ్వాలని నిర్దేశించారు.

**ప్లాస్టిక్ రహిత నగరాలు**

ఈ ఏడాది అక్టోబర్ 2 కల్లా రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండితో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగులు వినియోగాన్ని పెంచాలని చెప్పారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్ల ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.

**సర్క్యులర్ ఎకానమీ ప్రయోజనాలు**

రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సమర్ధంగా అమలు చేయగలిగితే జీఎస్డీపీకి ఏడాదికి అదనంగా రూ.15 వేల కోట్లు జత చేరుతుందని అంచనా. అలాగే మరో రూ.10 వేల కోట్ల విలువైన మెటీరియల్‌ను ఉత్పత్తి రంగానికి సరఫరా చేసే అవకాశం ఉంటుంది. ఈ విలువ జోడింపుతో రాష్ట్రం జీఎస్టీ రూపంలో రూ.3 వేల కోట్ల ప్రతీ ఏటా ఆర్జించవచ్చు. మరోవైపు ప్రత్యక్షంగా లక్ష మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. 10 వేల మైక్రో ఎంట్రప్రెన్యూర్లకు ఉపాధి లభిస్తుంది. దీంతోపాటు పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి కలుగుతుంది. దీనికి తోడు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. కర్బన వాయువుల విడుదల తగ్గుతుంది. భూ, జల, వాయ కాలుష్యాన్ని గణనీయంగా అరికట్టవచ్చు.

## వైకాపా ఉనికి ప్రమాదంలో పడింది

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలతో వైకాపా ఉనికి ప్రమాదంలో పడిందని భాజపా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. వైకాపాకి భవిష్యత్తు ఉంటుందా లేదా అనే భయంతోనే ఆ పార్టీనేతలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

గత ప్రభుత్వంలో అమ్మఒడి పథకం 42 లక్షల మందికి ఇస్తే ఇవాళ తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మందికి లబ్ధి చేకూర్చారని గుర్తు చేశారు. గతంలో ఈ పథకానికి కేవలం రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తే.. ఇవాళ రూ.10వేల కోట్లు ప్రభుత్వం లబ్దిదారులకు ఇస్తుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం... జోడెద్దుల బండిలా రాష్ట్రంలో పాలన సాగుతోందని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వంలో నవరత్నాలను అమలుచేయడంలో విఫలమయ్యారని.. ప్రధానంగా రోడ్ల పరిస్థితిపై ఆనాటి పాలకులను ప్రజలు ప్రశ్నించారని రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు.

### ఆ నిర్ణయం పామాయిల్ రైతులపై

## తీవ్ర ప్రభావం చూపుతుంది..

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ అయ్యారు. ఏపీలో పామాయిల్ రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు రాసిన లేఖను ఈ సందర్భంగా కేంద్రమంత్రికి అందజేశారు.

"ఆంధ్రప్రదేశ్‌లో పామాయిల్ సాగు విస్తృతస్థాయిలో జరుగుతోంది. దేశంలో 50శాతం పామాయిల్ సాగు ఏపీదే. 2.49 లక్షల హెక్టార్లలో పామాయిల్ సాగుతో.. 1.74 లక్షల మంది రైతులకు ఉపాధి లభిస్తోంది. పామాయిల్ దిగుమతిపై కస్టమ్ డ్యూటీ తగ్గించడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది.. పామాయిల్ సాగు చేసే రైతులకు నష్టం కలిగే నిర్ణయం. పామాయిల్ నూనె దిగుమతి డ్యూటీ 10శాతం తగ్గింపు వల్ల దీర్ఘ కాలికంగా రైతుల ప్రయోజనాలపై ప్రభావం పడుతుంది. రైతుల ఆదాయం పెంచేందుకు కేంద్రం తీసుకున్న లక్ష్యం విఫలం అవుతుంది. 2021-25లో 67,727 హెక్టార్లలో పామాయిల్ సాగు అయింది. 2025-26 కోసం మరో 50,000 హెక్టార్లకు లక్ష్యంగా పెట్టుకున్నాం.

## యోగా దినోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొనాలి

మొదటిపేజీ తరువాయి

యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుందన్నారు. యోగా మన గొప్ప సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని,ఇది శరీరం మరియు మనస్సు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయ పడుతుందన్నారు. అంతేకాకుండా యోగా సమగ్రమైన, ప్రశాంతమైన, సంతృప్తికరమైన జీవనశైలి వైపు మనకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వీలైనంత ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలని కోరారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా,బహిరంగ ప్రదేశాల్లో సామూహిక యోగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని,ముఖ్యంగా పంచాయితీ భవన్, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రదేశాల్లో నిర్వహించాలని సూచించారు. దీనివల్ల పిల్లలు, యువత, మహిళలు, పెద్దలు సహా అన్ని వర్గాల ప్రజలు యోగా వల్ల ప్రయోజనాలు పొంది, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోగలరన్నారు. అందరం కలిసి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని ప్రధాని నరేంద్ర మోడీ ఆ లేఖలో పిలుపునిచ్చారు.

## ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనకు లైన్ క్లియర్..!

మొదటిపేజీ తరువాయి

జనగణన వచ్చే ఏడాది పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్వి భజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. రాజ్యాంగంలోని 170వ అధికర ణలోని సెక్షన్-15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్ర ప్రదేశ్లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టా లని విభజన చట్టం-2014లో సెక్షన్-26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది.

## శ్రీవేంకటేశ్వర విమానాశ్రయంగా నామకరణం చేయండి

మొదటిపేజీ తరువాయి

**సదా మీకోసం (తిరుమల) జూన్ 17 :**

తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయానికి శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు మార్చడంతో పాటు, తిరుమలకు ఐకానిక్ గా విమానాశ్రయానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చేందుకు కేంద్ర విమానయాన శాఖకు సిఫార్సు చేయనున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు తెలియజేశారు. తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం టీటీడీ ధర్మ కర్తల మండలిలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఇటీవల కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసిన సందర్భంగా వారి అభ్యర్థన మేరకు బెంగుళూరులోని ప్రధాన ప్రాంతంలో శ్రీవారి ఆలయం నిర్మించాలని నిర్ణయం. ఇందుకు కావాల్సిన 47 ఎకరాల స్థలాన్ని కర్ణాటక ప్రభుత్వం కేటాయించగానే ఆలయం నిర్మించేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తిరుపతిలో ఏర్పాటు చేయనున్న సీఎస్ఐఆర్ ల్యాబ్ కు లీజు పద్ధతిలో టీటీడీ స్థలాన్ని కేటాయించాలని నిర్ణయం. తద్వారా టీటీడీ వినియోగించే నెయ్యి, నీరు, ఆహార పదార్థాల నాణ్యతను ఉచితంగా తనిఖీ చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక టీటీడీ కళాశాలను ఆధునీకరించాలని నిర్ణయించామని అన్నారు. టీటీడీలోని లెక్చరర్ పోస్టుల భర్తీని నిలిపివేయాలని ఏపీపీఎస్సీకి సిఫార్సు చేయాలనా.. ఇప్పటికే పని చేస్తున్న 200 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమరసతా సేవా ఫౌండేషన్ సహకారంతో ప్రస్తుతం నిర్వహిస్తున్న అర్చకుల శిక్షణా కార్యక్రమంతో పాటు వివిధ వ్రతాలు, పూజా విధానాలలో కూడా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. విద్యార్థుల్లో హైందవ సనాతన ధర్మం నేర్పిన మానవీయ విలువలను, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వడానికి సద్గమయ కార్యక్రమాన్ని టీటీడీకి చెందిన ఏడు పాఠశాలల్లోని దాదాపు 1600 మంది విద్యార్థులకు డే స్కాలర్ విధానంలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, తమ్మిశెట్టి జానకీ దేవి, నరేష్, సదాశివరావు, శాంతా రామ్, రామ్మూర్తి, శ్రీ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమలో ప్రమాదం.. ఒప్పంద కార్మికుడి మృతి

మొదటిపేజీ తరువాయి

విశాఖ ఉక్కునగరం: విశాఖ ఉక్కు కర్మాగారంలో మంగళవారం ప్రమాదవశాత్తు ఒప్పంద కార్మికుడు మృతి చెందాడు. కోకోవెన్ బ్యాటరీ-3 సీడీసీపీ-3లో విద్యుత్ పనులు చేస్తున్న ప్రాంప్ట్ ఎలక్ట్రికల్ గుత్తేదారు విల్సన్ వద్ద కేవీ రమణ(53) స్కిల్డ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. 50 మీటర్ల ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ మార్చేందుకు ప్రయత్నిస్తుంగా.. అక్కడ ఉన్న షీట్ విరిగిపోవడంతో కింద పడిపోయాడు. వెంటనే కేజీహెచ్‌కు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధరించారు.

గాజువాక డిపో వద్ద నక్కవానిపాలెంలో నివసిస్తోన్న రమణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని కార్మిక నాయకులు తెలిపారు. ఉక్కు యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

### గో సంరక్షణకు ఎంత ఖర్చయినా

## ప్రభుత్వం వెనుకాడదు

మొదటిపేజీ తరువాయి

మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోసంరక్షణే లక్ష్యంగా పాలసీ తయారు చేయాలని సీఎం అన్నారు.తగిన స్థలం లేకపోవడం వంటి సమస్యలతో గోవులు తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతలో రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సూచించారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు విశ్వవిద్యాలయం సమీపంలో విశాలమైన గోశాలలు నిర్మించాలని సీఎం తెలిపారు. భక్తులు సమర్పించే కోడెల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వేములవాడ సమీపంలో కనీసం వంద ఎకరాల్లో గోశాల ఉండాలని సీఎం తెలిపారు. గో సంరక్షణ కోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సీఎంకు అందజేశారు. సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి



**జన సముద్రం దేవరకొండ. జూన్18**
నిబంధనలు విరుద్ధంగా యూనిఫామ్ స్టేషనరీ పుస్తకాలు విక్రయాలు నిర్వహిస్తే దాడులు చేస్తాం ఫీజులు నియంత్రణపై విద్యాశాఖ నిఘ కరవు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక దేవరకొండ పల్లా పార్వత్ రెడ్డి భవన్ లో మంగళవారం నాడు ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి సమావేశానికి హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకుండానే అడ్మిషన్ చేస్తూ లక్షల రూపాయలను దండుకుంటున్నాయని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి ఆ పాఠశాలలో పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యను సంతలో సరుకుగా మార్చేశాయని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా తలపిస్తు.మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఆయా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సపరేట్ యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూలు దందా కీ పురికలుపుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఫీజులు నియంత్రించడంలో వైఫల్యం చెందిందన్నారు పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమావస్తులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలి విద్య హక్కు చట్టం ప్రకారం విద్యకు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25% పీజి రాయితీ ఇవ్వాలని జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు IIT JEE టెక్నో ఇంటర్నేషనల్ స్కూల్ పేర్లతో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, లకు వేలకు వేలు అంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఫీజుల మోతమోగిస్తున్నాయన్నా ఇది ఏ కోశానా అమలు జరగడం లేదన్నారు జీవో నెంబర్ 42, 2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయరాదని ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించాలని తల్లిదండ్రుల ఆశను ఆశరాగా మలుచుకున్న. కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు దోపిడీకి పురి కలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజులు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, సహాయ కార్యదర్శి ఎనమల సాయి, నాయకులు దాసరి మధు, దాసరి శివ, ఎస్ వినయ్, భాను, రాజు, మహేష్, అరవింద్, ఆకాష్, తదితరులు వున్నారు.

## దాతల సహకారం తో ఎంపీపీఎస్ దెందుకూరు హెచ్ డబ్ల్యు విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన జిల్లా కోఆర్డినేటర్ చుంచు రామకృష్ణ





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 17,**
మధిర మండలం దెందుకూరు ఎంపీపీఎస్ హెచ్ డబ్ల్యు నందు 15వేలరూపాయ లతో పాఠశాలలోని వారు 70 మంది విద్యార్థులకు రాత పుస్తకాలను జిల్లా కోఆర్డినేటర్ చుంచురామకృష్ణ వారి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. గ్రామ పెద్దలు పొలిమేర జీవన్ లైన్మెన్ 5000-, యద్దనపూడి జ్యోతి 2000- మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం 8000 మొత్తం 15000 ఆర్థిక సహకారం తో పాఠశాలలోని విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేయడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై ప్రభాకర్ , దెందుకూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పగిడిపల్లి శాంతమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. డి శ్యామలరావు గ్రామ కార్యదర్శి బండి నాగేంద్ర బాబు అంగన్వాడీ టీచర్స్. పగిడిపల్లి సావిత్రి అంగన్వాడి ఆయా పి జ్యోతి స్కావెంజర్ ప్రమిల పాఠశాల శ్రేయోభిలాషులు పగిడిపల్లి సంజీవయ్య మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

## తెలంగాణలో పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలి



**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 18 మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట మండల బిఆర్ఎస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి అత్తిల్లి నాగరాజు తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడం సరైన పద్ధతి కాదని ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయహస్తం మేనిఫెస్టో భోగస్ అని ప్రస్తుతం ఉన్న స్టూడెంట్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను మెట్రో డీలక్స్ పాసులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పెంచడం పేద విద్యార్థుల పట్ల శాపంగా మారిందని అన్నారు అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా చదువుకునే విద్యార్థులకు వెంటనే స్కూటీలు ఇవ్వాలని అలాగే విద్యా భరోసా కార్డు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెంచిన బస్సు పాసుల రేట్లను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో బస్ డిపోల ఎదుట ధర్నాలు చేస్తామని విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు.

## గ్రానైట్ పరిశ్రమాలలో కార్మిక చట్టాలు తక్షణమే అమలు చేయాలి.

- **ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు..**



**జనసముద్రం న్యూస్18 ఎల్కతుర్తి మండలం**
గ్రానైట్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల జీవితాలు వెట్టిచాకిరి కంటే అధ్వానంగా మారిపోతున్నాయని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బొంకూరి రాజు అన్నారు ఎల్కతుర్తి ప్రాంతంలో సుమారుగా 60 కి పైగా గ్రానైట్ పరిశ్రమలు ఉన్నప్పటికీ అందులో పని చేస్తున్న కార్మికులు పొట్టకూటి కోసం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన నిరుపేద శ్రామికులు నేరుగా ఫ్యాక్టరీ యజమాన్యాలు లేబర్ రిక్రూట్మెంట్ చేయకుండా గుత్తేదారుల ఆధీనంలో కార్మికులు పనిచేసేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి దీనివలన ఫ్యాక్టరీ యజమాన్యాలు కార్మిక చట్టాలను అమలు చేయడం లేదు ఇతర రాష్ట్రాల నుండి పొట్టకూటి కోసం వచ్చిన నిరుపేద శ్రామికులచే వెట్టి చాకిరి చేపిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు పని సమయాలలో కార్మికుల ఆరోగ్య రక్షణ కొరకై సేఫ్టీ కిట్స్ సమకూర్చలేకపోతున్నారు కనీసం పరిశుభ్రమైన త్రాగునీరు యజమాన్యాలు అందించడం లేదని అన్నారు నిత్యం దుమ్ము ధూళి రాళ్ల మధ్య ప్రమాదకరమైన పరిస్థితులలో పనిచేసే కార్మికులకు ఒక హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం గ్రానైట్ పరిశ్రమ యాజమాన్యాల వివక్షపూరితమైన దోపిడీకి అణిచివేతకు నిదర్శనం అన్నారు నిరంతరం పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్రపోతుంది సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రానైట్ పరిశ్రమలలో పనిచేస్తున్న నిరుపేద శ్రామికులకు కార్మిక చట్టాలు వర్తింపజేసేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు పాటించని ఫ్యాక్టరీ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

## చెల్పూర్ గ్రామంలో రెవిన్యూ సదస్సు-387 భూ భారతి ( ఆర్ ఓ ఆర్ ) దరఖాస్తుల స్వీకరణ

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 18**
హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలో మంగళవారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ భారతి (ఆర్ ఓ ఆర్)కు సంబంధించి గ్రామస్థుల నుండి మొత్తం 387 అప్లికేషన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ తహశీల్దార్ కనకయ్య పాల్గొని, రైతులు మరియు గ్రామ ప్రజల సమస్యలు, భూముల రికార్డులపై నేరుగా స్పందించారు. రికార్డుల పరిశీలన, పరిష్కార చర్యలు వేగవంతంగా కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యంగా సేవలందించేందుకు రెవిన్యూ శాఖ తరపున ఇలాంటి సదస్సులను గ్రామాల్లో



నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ వెల్లడించారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జనసేన పార్టీ డిమాండ్.



**తొర్రూర్ జనసముద్రం న్యూస్ జూన్ - 17**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్టూరు నగేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు..అనంతరం నగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదల పార్టీ అని అంటున్నారు. కానీ ఇక్కడే మాత్రం చూస్తే అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రావట్లేదని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇండ్లు భూములు ఉన్నవారికి డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇల్లుమంజూరు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కానీ మాలాంటి నిరుపేదలకు వస్తలేవు అని అంటున్నారు. మా జనసేన పార్టీ తరఫున మేము నిరుపేదలకు అండగా ఉంటాము.స్థానిక ఎమ్మెల్యే ఈ ఇందిరమ్మ ఇళ్ల సమస్యలను పరిష్కరించి అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలని దీనిపై కమిటీ వేసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలని మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపురం గ్రామంలో వెలగని విద్యుత్ దీపాలు



**తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ జూన్ - 17**
అమ్మాపురం గ్రామంలో 1వ వార్డ్ లో గత నెల నుంచి విద్యుత్ విధి దీపాలు వెలగడం లేదు వీధి దీపాలు వెలుగక పోవడంతో వానకాలం కావడంతో రాత్రి సమయంలో పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు భయపడుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి విది దీపాలు వెలిగేలా గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు ..

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**జనసముద్రం వెంకటాపురం జూన్ 18:**
వెంకటాపురం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు పత్రాలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. వారి సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక విద్యా దినోత్సవ ర్యాలీ



**జన సముద్రం న్యూస్ జూన్ 18**
గంగారం మండలం.ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా గంగారంలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బాలిక విద్యా దినోత్సవ భారీ ర్యాలీ తీశారు పాఠశాల నుండి గంగారం సెంటర్ వరకు .ఎమ్పీపిస్ పాఠశాలలే.ప్రగతికి సోపానాలు .నేటి బాలలే .రేపటి పౌరులు.బాలికల విద్యా.మనందరి బాధ్యతా.అంటూ నినాదాలు ఇస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గంగారం ఎంపిడిఓ అప్పారావు. ఎమ్ ఈవో ఎ.రమాదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత దేవి.ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాస్.విద్యార్థిని.విద్యార్థులు.గ్రామస్తులు.ఎఎపిసి సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్య సమస్య రాకుండా చూడాలి:జెడ్పి సీఈవో



**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 18 మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట ఎంపీడీవో కార్యాలయాన్ని జెడ్పి సీఈఓ ఎల్లయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయం రికార్డును పరిశీలించారు. గ్రామాలలో సమస్య రాకుండా చూడాలని కోరారు. అలాగే పారిశుధ్య సమస్య రాకుండా చూడాలని సూచించారు. ఎంపీడీవో దామోదర్ కి పలు సూచనలు చేశారు.

## ఆంధ్ర జ్యోతి విలేకరి పాండు ను పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.18) జనసముద్రం న్యూస్**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి విలేఖరి రాయగిరి పాండు చెల్లె స్వర్ణలత ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.వారితో పాటు యాదగిరిగుట్ట టీజేయు మండల అధ్యక్షులు రాజు,సీనియర్ జర్నలిస్టు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో బోర్ కోసం కృషిచేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి





**జనసముద్రం న్యూస్ జూన్ 18 హుజురాబాద్**
బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఇటీవలే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించి సూపరిండెంట్ ద్వారా ఆసుపత్రిలో నీటి కొరతను తెలుసుకొని కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కృషితో ఎంపీ నిధులతో బోర్ సాంక్షన్ చేయించడం జరిగినది. ఆస్పత్రి సూపరిండెంట్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, శశిధర్ ,వాసు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మంచినీటి బోరుబావిని ప్రారంభించిన బిజెపి నాయకులు..

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సొంత నిధులతో మంజూరు.
- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్.

**జనసముద్రం న్యూస్ జూన్ 18**
**ఎల్కతుర్తి మండలం**



ఎల్కతుర్తి మండలంలోని గ్రామపంచాయతీ సమీపంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద మంచినీటి కోసం కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ భారతీయ జనతా పార్టీ సూచన మేరకు తన సొంత నిధుల నుండి బోరిబావిని వేయడం జరిగింది ఈ మంచినీటి బోరుబావి ద్వారా గ్రామపంచాయతీ హనుమాన్ దేవాలయ సమీపంలోనీ ప్రజల అందరి దాహార్తి తీరుతుందని తెలియజేశారు మంచినీటి బోరుబావిని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేశారు అనంతరం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి మంచినీటి బోరుబావిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు అక్కన్నపేట మండలం అధ్యక్షులు మహేందర్ రెడ్డి హుస్నాబాద్ రూరల్ మండల అధ్యక్షులు సంపత్ నాయక్, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, శ్రీ వర్ధన్,నాంపల్లి అశోక్, మాజీ సర్పంచులు బూర్గుల రామారావు, శ్యామల సురేష్ రెడ్డి, కుడితాడి రాజు, అల్లికుమార్ ఠాకూర్, శ్యామ్ సింగ్,ఎడ్ల రగుత్తం రెడ్డి,చదరం రాకేష్,కొమ్మిడి లచ్చిరెడ్డి, అంబిరి శ్రీనివాస్, కనుకుంట్ల రమణాచారి, ముప్పు రామేష్, నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లీస్టులో పేర్లు వచ్చిన వాటిని ఎందుకు మారుస్తున్నారు..?

- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలు తగవు
- ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.18)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ 7 ప్రకారం అర్హత ఉన్న నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యతగా గుర్తించి ఇవ్వాలని,ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో రాజకీయాలు తగవని,ఇప్పటికైనా ఇండ్లు కావలసిన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక సుందరయ్య భవన్,భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వము లాగా కాకుండా సంక్షేమ పథకాలను అర్హత కలిగిన వారందరికీ అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఒక్కొక్క గ్రామంలో నిజమైన లబ్ధిదారులను పదుల సంఖ్యలో తొలగిస్తున్నారని నర్సింహ ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను మరో మారు గ్రామ సభలు పెట్టి అందరి సమక్షంలో ఎంపిక చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ కాంగ్రెస్ గ్రామ కమిటీలుగా మారాయని అన్నారు.ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చూడాలని గ్రామాల అభివృద్ధిల విషయంలో,సంక్షేమ పథకాల విషయంలో లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో ప్రజలందరినీ,అన్ని రాజకీయ పార్టీలను సంప్రదించి అందరి సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తేనే నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికైనా అర్హత కలిగిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇవ్వకపోతే మండల వ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో పేదలను సమీకరించి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ,కొండమడుగు నాగమణి,మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య,పాండాల మైసయ్య,కొండపురం యాదగిరి,మధ్యపురం బాల నరసింహ,కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సహకారం తో విద్యార్థిని విద్యార్థులు కు నోట్ బుక్స్ పెన్స్ స్టేషనరీ బహుకరణ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నియోజకవర్గం జూన్ 17**





ఈరోజు తోర్లపాడు ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సహకారం తో పాఠశాల ఏకోపాధ్యాయులు నిమ్మగడ్డ గోపీచంద్ తోర్లపాడు తోండల గోపవరం సాయిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల వెంకటరెడ్డి షేక్ కన్నాం సాహెబ్ చేబ్రోలు కృష్ణ వాసిరెడ్డి రవికుమార్ ల చేతుల మీదుగా విద్యార్థులకు అవసరమైన నోట్బుక్స్ ,పెన్నులు పెన్సిల్లు కం బాక్స్ లను అందించడం జరిగినది ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అటువంటి సంకల్పంతో మధుర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామీణ ప్రాంతంలో పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు అందుకు తగ్గట్టుగానే తల్లిదండ్రులు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నటువంటి విధానాన్ని చూసి ప్రభుత్వ పాఠశాలలోనే తమ యొక్క బిడ్డలను చదివించుకోవాలని ఆలోచనతో ఉన్న తరుణంలో విద్యార్థులను ఉత్తేజపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల ప్రవీణ్ బొబ్బిళ్ళ రాంబాబు ఐలపోగ నాగేశ్వరరావు చేబ్రోలు రాంబాబు చెబ్రోలు వెంకీ కాశీబోయిన సీతయ్య బాబు మామిళ్ల నరేష్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సాంబయ్య షేక్ ఉద్దండు కాశి బోయిన నాని శేష కుమార్ వేల్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కల్యాణలక్ష్మి,షాదీముబారక్

- టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.18)**
**జనసముద్రం న్యూస్ శామీర్ పేట్:-**



రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు.మంగళవారం రోజున శామీర్ పేట్ లోని ఎస్ఎన్అర్ పుష్ప కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి ఘట్కేసర్,ఉమ్మడి మేడ్చల్,ఉమ్మడి శామీర్ పేట్ మండలాల పరిధిలో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ,షాది ముబారక్ 8 కోట్ల 5 లక్షల చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి లబ్ధి దారులకు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే మళ్లీ ఇందిరమ్మ రాజ్యం ఆరంభమైందని,గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు కొనసాగుతూనే,సంక్షేమ ఫలాలు ప్రతి నిరుపేదకు అందుతున్నాయని,కాంగ్రెస్ పార్టీకి దాచుకోవడం దోచుకోవడం తెలియదని,పేద వాళ్లకు న్యాయం చేయడమే తమ కర్తవ్యమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఇది రైతన్నల రాజ్యం అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్,భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం ఏ,బి బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ మేయర్లు,ఛైర్మెన్,డిప్యూటీ మేయర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాలు.

**( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్ )**

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం చిన్న మెట్పల్లిలో ఎల్లమ్మ బోనాల కార్యక్రమంలో. జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ , గౌడ సంఘం సభ్యులు ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుపాకుల ప్రకాష్ గౌడ్, రాజేశం గౌడ్, పోతవేని శేఖర్ గౌడ్, చిన్న మెట్ పెల్లి గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి సత్యం గౌడ్, మోత్కూరి సురేష్, ఆకుల రాజు, కే డి సి సి చైర్మన్ బండి భూమయ్య , పడాల మారుతి గౌడ్, మరి పెల్లి ప్రతాప్, మరి పెల్లి విజయ్ గౌడ్, గడ్డం ఎస్ గౌడ్, గడ్డం నరేష్ గౌడ్, బండి ఆనందం గడ్డం నరేష్ గౌడ్. గౌడ సంఘం సభ్యులు పాల్గొని శాలువులతో సన్మానం చేశారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు వరం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.18)**
**జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపల్ కి చెందిన జెట్టోజి నాగ భూషణం కి చికిత్స నిమిత్తం రూ.60,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు,నాయకులు శివరాత్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ రైడ్లో రెడ్ అండ్ గా పట్టుబడ్డ కాప్రా సర్కిల్ చర్లపల్లి ఏఈ స్వరూప

- ఆనంద్ కుమార్ (మేడ్చల్ జిల్లా ఎసిబి డిఎస్పి)
- రామ్ రెడ్డి (కాంట్రాక్టర్ బాధితుడు)

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.18) జనసముద్రం న్యూస్**



కాప్రా జిహెచ్ఎంసి సర్కిల్ చర్లపల్లి ఏఈ గా పనిచేస్తున్న స్వరూప కాప్రా సర్కిల్ ఆఫీస్ లో ఏసీబీ కి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన చర్లపల్లి ఏ ఈ స్వరూప....సీసీ రోడ్డు పనులకు సంబంధించి కాంట్రాక్టర్ రామిరెడ్డిని 1,50,000 డిమాండ్ చేయగా సర్కిల్ ఆఫీసులోనే స్వరూపకు అందజేయగా మేడ్చల్ జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ సదర్ కాంట్రాక్టర్ సిసి రోడ్ల పనులు పూర్తి చేసిన బిల్లులు రావడానికి ఏఈ స్వరూప లక్ష యాభై వేలు డిమాండ్ చేయగా కాంట్రాక్టర్ లక్ష ఇరవై వేలు ఇవ్వడానికే అంగీకరించాడు.ఏఈ స్వరూప వేధింపులు భరించలేక బాధితుడు కాంట్రాక్టర్ రామ్ రెడ్డి ఏసీబీ వారిని సంప్రదించాడు.లక్ష ఇరవై వేలు కాప్రా సర్కిల్ ఆఫీసులో ఏఈకి ఇవ్వగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని ఏసిబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పారు.ఇంకా ఈ లక్ష ఇరవై వేల రూపాయలలో ఏ ఏ అధికారుల భాగస్వామ్యం ఉన్నవారిని వదలబోమన్నారు.గవర్నమెంట్ ఆఫీసులో అధికారులు లంచాలను డిమాండ్ చేస్తే మా ఏసీబీ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి సంప్రదించాలని చెప్పారు.

# రేషన్ కార్డులో పేర్లు ఉన్న అందని రేషన్ బియ్యం

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 18**

కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో రేషన్ కార్డులు మంజూరు చేశామని చెప్పిన అందులో పేర్లు చేర్చబడిన వారికి బియ్యం అందడం లేదంటూ లబ్ధిదారులు వాపోతున్నారు రేషన్ కార్డులో పేర్లు నమోదు అయిన బియ్యం రాకపోవడంతో వారు ప్రభుత్వంలో తీవ్ర ఆందోళన గా ఉన్నారు రేషన్ కార్డులో పేర్లు ఉన్న బియ్యం ఎందుకు రావట్లేదు అని డీలర్లను అడిగితే ఏమో మాకు తెలియదు పేర్లు ఉన్నాయి కానీ లబ్ధిదారులు ఇంతకుముందు ఉన్న వారికే బియ్యం మంజూరు అయినాయి కొత్తగా పేర్లు నమోదు అయినవారికి బియ్యం మంజూరు కాలేదు అంటూ రేషన్ డీలర్లు చెబుతున్నారు. అది ఎంతవరకు నిజమో అబద్ధమో తెలియని అయోమయంలో రేషన్ తీసుకునే ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా స్పందించి రేషన్ కార్డులో ఉన్నవారికి బియ్యం అందేలా అధికారులు చూడాలని రేషన్ లబ్ధిదారులు కోరుకుంటున్నారు.

# చర్లపల్లి డివిజన్లో పార్కుల అభివృద్ధి ధ్యేయం

- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.18) జనసముద్రం న్యూస్**



చర్లపల్లి డివిజన్లో ఉన్న ఆఫీసర్స్ కాలనీ,విద్య మారుతీ కాలనీ,లక్ష్మీనగర్ కాలనీ మరియు వీఆర్ నగర్ కాలనీల్లో పార్కుల అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి పరిశీలన నిర్వహించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి కాలనీ లోని పార్కలు అభివృధి చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలి అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యు బి డి సర్కిల్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్,డివిజన్ ఇంచార్జి నరేష్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థుల నిరసన స్టైఫండ్ చెల్లించాలని డిమాండ్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, జూన్ 18**



కరీంనగర్ మెడికల్ కాలేజీ విద్యార్థులు మంగళవారం స్టైఫండ్ చెల్లించాలన్న డిమాండ్తో నిరసనకు దిగారు. కాలేజీ ప్రాంగణంలో జమవిన వారు, మేనేజ్మెంట్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న తమకు ప్రభుత్వం నుండి మంజూరైన స్టైఫండ్ను కాలేజీ మేనేజ్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో రోగులకు సేవలందిస్తున్నప్పటికీ తమ సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆరోపించారు. తక్షణమే సమస్య పరిష్కరించి, పెండింగ్లో ఉన్న స్టైఫండ్ను విడుదల చేయాలని మేనేజ్మెంట్ను డిమాండ్ చేస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. అధికారుల జోక్యం ద్వారా సమస్య త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# చర్లపల్లి డివిజన్ కు నిధులు మంజూరు చేస్తానని హామీ

- జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.18) జనసముద్రం న్యూస్ చర్లపల్లి:-**



ఎల్ బి నగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ మంగళవారం మర్యాద పూర్వకంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి చర్లపల్లి డివిజన్ లో పర్యటించినప్పుడు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అలాగే వర్షాకాలాన్నీ దృష్టిలో ఉంచుకొని వివిధ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# గుడివాడలో పి.4 సిస్టమ్ పై.... అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్.18.**

అందరం కలిసి గుడివాడను అభివృద్ధి పథంలో నిలుపుదాం:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడలో పి.4 సిస్టమ్ పై.... అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో పి.4 యాక్షన్ ప్లాన్ ప్రారంభం.. రాష్ట్ర ముఖచిత్రంలో గుడివాడను ప్రత్యేక స్థానంలో నిలుపుతా:ఎమ్మెల్యే రాము రాష్ట్రాన్ని దిక్సూచి అయిన సీఎం చంద్రబాబు....గొప్ప ఆశయంతో పి.4 తీసుకొచ్చారు గుడివాడ అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని... రాష్ట్ర ముఖచిత్రంలో గుడివాడకు ప్రత్యేక స్థానంలో నిలిపేలా కష్టపడతానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పిపబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్షిప్ (P4), ఫ్యామిలీ ఎంపవర్మెంట్-బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్పై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష నిర్వహించారు.గుడివాడ పరిపాలక సంఘ కౌన్సిల్ హాల్లో ఆర్డిఓ బాలసుబ్రమణ్యంతో కలిసి అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం సమావేశం అయ్యారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకోవడం సహా సాయం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనే ఈ పథకం లక్ష్యమని ఆ దిశగా మనందరం ముందుకు సాగుదామని అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ సందర్భంగా



నియోజకవర్గంలో P-4 యాక్షన్ ప్లాన్ ను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. P4 విధానం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ఉన్న సమాచారం, హౌస్హోల్డ్ సర్వే, గ్రామసభల ధ్రువీకరణ ద్వారా గుర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పి.4 పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన గుడ్లవల్లేరు మండలంలోనీ కూచికాయలపూడి గ్రామంలో ఇటీవల నిర్వహించిన సర్వే వివరాలను ఎమ్మెల్యే రాముకు అధికారులు వివరించారు. గ్రామంలోని 100 కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు మెగా సంస్థ ముందుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు.గుర్తించిన కుటుంబాల ఆర్థిక బలోపేతానికి తీసుకోబోతున్న చర్యలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగాలు కల్పన, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను గుర్తించాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము సూచించారు. పి.4 సంక్షేమ ఫలాలు పేద కుటుంబాలకు అందించడంలో తాను అన్ని విధాలుగా సహకరిస్తానని అధికారులకు ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... రాష్ట్రానికి దిక్సూచి అయిన సీఎం చంద్రబాబు గొప్ప ఆశయంతో పి.4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. నేడు జరిగిన సమావేశంలో పి.4 యాక్షన్ ప్లాన్ రూపకల్పన చేశామని... అతి త్వరలో గుడివాడలో అమలు చేస్తామన్నారు. చంద్రబాబు విజన్ 2047 యాక్షన్ ప్లాన్ ప్రారంభమైందనీ.... ఆ దిశగా ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. అందరి భాగస్వామ్యంతో గుడివాడ ప్రగతి సాధిస్తామని.... ముఖ్యంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గుడివాడ గురించి అందరూ గొప్పగా చెప్పుకునేలా నియోజకవర్గ ప్రగతి సాధిస్తానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో గుడివాడ అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాస్, తాసిల్దార్లు లోకరాజు, కిరణ్, గురుమూర్తి రెడ్డి, ఎంపీడీవోలు విష్ణు ప్రసాద్, ఎంపీడీవో సారధి, ఎంపీడీవో నాగ మల్లేశ్వరి, మున్సిపల్ ఎం.ఈ. ఏఎస్ఎన్ ప్రసాద్, డి.ఈలు వరప్రసాద్, సతీష్ చంద్ర ,గుడివాడ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు, నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన చందు





**జనసముద్రంన్యూస్, జూన్ 18, వెల్దుర్తి, మాచర్ల**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 25వ వార్డుకు చెందిన తెలుగుదేశం కార్యకర్త షేక్. సైద్ జాన్ కి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన కారణంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్నారు. అక్కడ నుంచి ఫండ్ రావటం జరిగింది. ఆ ఫండ్ ను మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి చేతుల మీదుగా వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 1,60,046.00 /- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా సిఎం నారా చంద్రబాబు నాయుడు కి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనంద రెడ్డి కి 25 వ వార్డు ఇంచార్జి దొడ్డా.చందు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆరోగ్యాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యం .



- **లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.**

**మాచర్ల. జనసముద్రం న్యూస్. జూన్ 17**

ఆరోగ్యాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని 33 మంది లబ్ధిదారులకు రూ. 24.37 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంతో పాటు వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ నగదు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంధకారంలోకి ఆరోగ్యవరం మెడికల్ సెంటర్

- **రూ.90 లక్షలకు పైగా పేరుకుపోయిన కరెంటు బిల్లులు**
- **పలుమార్లు ట్రాన్స్ కో అధికారులు నోటీసులు జారీచేసిన స్పందించని మేనేజ్ మెంట్**
- **హెచ్ పి పరిధిలోని కనెక్షన్ కావడంతో సరఫరా కట్**
- **అంధకారంలోకి వెళ్లిన ఆరోగ్యవరం మెడికల్ సెంటర్.. అవస్థలు పడుతున్న రోగులు**





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 18:-**

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె లో ఉండే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ అంధకారంలోకి వెళ్ళింది. టీబీ వ్యాధికి వైద్యం అందించిన ప్రాఖ్యత ఆసుపత్రికి గడ్డుకాలం మొదలైంది. కొత్త మేనేజ్మెంట్ వచ్చిన తర్వాత రోజు రోజుకు రోగుల సంఖ్య తగ్గిపోవడం, ఉన్న అరకొర రోగులకు సేవలందిస్తూ వస్తున్న మేనేజ్మెంట్ కి మదనపల్లె ట్రాన్స్ కో అధికారులు మంగళవారం షాక్ ఇచ్చారు. సుమారు రూ.90 లక్షలకు పైగా కరెంటు బిల్లులు ప్రభుత్వానికి బకాయి పడడంతో ట్రాన్స్ కో అధికారులు కరెంట్ సరఫరా నిలిపేశారు. కరెంట్ సరఫరా లేకుండా కట్ చేయడంతో ఆరోగ్యవరం మెడికల్ సెంటర్లో విద్యుత్ సరఫరా లేక అంధకారంలోకి వెళ్ళింది. రోగులకు సేవలు నిలచి పోయాయి. ఈ విషయమై ట్రాన్స్ కో ఏఈ రమేష్ ను వివరణ కోరగా. కరోన సమయం నుంచి ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ మేనేజ్ మెంట్ కరెంటు బిల్లులు చెల్లించకపోవడంతో రూ.90 లక్షలకు పైగా గవర్నమెంట్ కు బకాయి పడినట్లు చెప్పారు. బిల్లులు చెల్లించాలని పలుమార్లు నోటీసులు జారీ విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయడం జరిగిందని ఏఈ రమేష్ తెలిపారు.

# పురుగుమందు తాకి మహిళా ఆత్మహత్య

- **మహిళ మృతికి కుటుంబ కలహాలే కారణమంటున్న పోలీసులు**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 18:-**

కుటుంబ కలహాలతో పురుగు మందు తాగి మహిళ ఆత్మ హత్య చేసుకుంది. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి మృతుని కుటుంబీకులు, పోలీసుల కథనం.అన్నమయ్య జిల్లా, మదనపల్లె నియోజకవర్గం, రామసముద్రం మండలం, కాప్పల్లికి చెందిన సంతోష్ భార్య కె.అహల్య(27) మంగళవారం కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురైంది. టమాటా చెట్లకు కొట్టడానికి తెచ్చి ఇంట్లో ఉంచిన పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే ఆమెను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు దర్యాప్తులో ఉంది.

# నిరుపేదలకు ఆరోగ్య సంజీవని సిఎం రిలీఫ్ ఫండ్ పథకం

- **సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 24.37 లక్షల చెక్కులను అందజేసిన జేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మనందరెడ్డి**





**జనసముద్రంన్యూస్, జూన్ 18, వెల్దుర్తి మండలం**

నిరుపేదలకు ఆరోగ్య సంజీవని సీఎం రిలీఫ్ ఫండ్ పథకం అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మనందరెడ్డి అన్నారు. మంగళవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 33 మంది లబ్ధిదారులకు 24.37 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. వీటికి సంబంధించిన చెక్ లను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలను ఆదుకోవడంతో పాటు వైద్య ఖర్చులకు సిఎం రిలీఫ్ ఫండ్ నగదు అండగా నిలుస్తుందని అయన అన్నారు. ఈ సందర్భంగా కారంపూడి మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కూడా సిఎం ఆర్ ఎఫ్ కింద మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణంలోని మాజీ టీడీపీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ , కారంపూడి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎస్పీఆర్ కృష్ణ మరియు వివిధ మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు పాల్గొన్నారు.

# కుప్పం నియోజకవర్గంలో దారుణం మహిళను చెట్టుకు తాళ్లతో కట్టేసి అవమానించిన వైనం

- **కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో వెలుగుచూసిన దారుణం**
- **అప్పు తీర్చలేదని చెట్టు కట్టేసి మహిళను చిత్రహింసలు**



**జనసముద్రం న్యూస్, చిత్తూరు, జూన్ 18:-**

నారాయణపురం గ్రామానికి చెందిన శిరీష వయస్సు (25) భర్త తిమ్మరాయప్ప అదే గ్రామానికి చెందిన మునికన్నప్ప వద్ద 3 సంవత్సరాల క్రితం 80,000 వేలు రూపాయలు అప్పు తీసుకున్నారు.అప్పు తీర్చలేక భార్య శిరీష (25) బిడ్డలను గ్రామం లోనే వదిలి వెళ్ళిపోయిన భర్త తిమ్మరాయప్ప. కూలీ పనులు చేసుకుంటూ పిల్లలు పోషించుకుంటూ అప్పులు తీరుస్తున్న శిరీష.సకాలంలో చెల్లించలేదని రోడ్డుపై వెళుతుండగా అప్పు తీర్చలేదని అసభ్యకరమైన పదజాలంతో దూషించి తన అప్పుడబ్బులు ఇవ్వకపోతే చంపిస్తామని బెదిరింపులు. అంతేకాకుండా ఈడ్చుకొంటూ వెళ్ళి తాడుతో బలవంతంగా వేప చెట్టు కు శిరీష ను కట్టేసిన కొట్టిన మునికన్నప్ప అంతేకాకుండా సెల్ ఫోన్ లో చిత్రీకరిస్తున్న స్థానికులపై భౌతిక దాడిచేసాడు. స్థానికులు కుప్పం పోలీసులకు సమాచారు. టిడిపి కార్యకర్త మునికన్నప్పపై BNS 341/323/324/506/34/ IPC సెక్షన్ల కింద కేసు నమోదు చేసి మునికన్నప్ప ను పాలసీసులు అదుపులో కి తీసుకున్నారు. ఈ సంఘటన పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు అరా తీసి దాడి చేసిన వారిని పై కఠినంగా చట్ట పరమైన చర్యలు తీసుకోమన్నారు.

# యర్రబాలెం లో దోమల మందు స్ప్రే చేసిన హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జూన్ 18**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో మంగళవారం హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఇంటింటికి తిరిగి దోమల మందు ఐఆర్ ఎస్ స్ప్రే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ, నలబోతుల రవి, విఆర్ఎ కోటయ్య మరియు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఎన్.నాగేశ్వరావు(సూపర్ వైజర్), ఎఎన్ ఎం ఎల్. కోటేశ్వరమ్మ, ఆశా కార్యకర్త యం.అంజలి పాల్గొన్నారు.

# పాడి రైతులుకు పశువుల దానాను పంపిణీ చేసిన యనుమల మదన్మోహన్.





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 18**

పాడి పశువుల రైతులకు 50% సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తున్న పశువుల దానా ను పాడి పశువు రైతులు సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జి యనమల మదనమోహన్ పేర్కొన్నారు. సోమవారం దిన్నేపాడు గ్రామంలోపశువుల దానాను దిన్నే పాడు గ్రామ పాడి రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రభుత్వం 50% సబ్సిడీతో పాడి రైతులకు దానా అందించిందని పాడి రైతులు పశువుల దానాను సద్వినియోగం చేసుకోవాలన్నారు మండల వ్యాప్తంగా 50 టన్నులు దాన మంజూరు అయిందని పశువులు ఉన్న రైతులు దానా ను ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంటుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లె లక్ష్మి ప్రసాద్ రెడ్డి దృష్టికి వెళ్లి పాడి పరిశ్రమ రైతులకు ఉన్న సమస్యలు పై చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు చేస్తామని తెలిపారు. ఇప్పటికే మండలంలో అనేక గోకులం షెడ్లను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి పశుసంవర్ధక శాఖ ఏ డి ఏ హెచ్ ఎస్ ఎస్ బెనర్జీ మరియు పశు వైద్యాధికారి మహేష్ , రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, జయ రాములు, ధర్మరాజు,సంజీవ రాజు,ఓబులేసు, పీరయ్య, నాగేంద్ర రాజు , సి ఎల్ రాజు,పాడి రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎమ్మార్వోలు ...



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 18-**

రాయచోటి పట్టణం స్థానిక మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో రామాపురం ఎమ్మార్వో వెంకటేష్, లక్కిరెడ్డిపల్లి ఎమ్మార్వో క్రాంతి కుమార్ లు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయనతో భేటీ అయ్యారు లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య రాకుండా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు మండలాల్లో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని వాటిపైన దృష్టి సారించాలని వారికి తెలియజేశాడు

# రైతులు సబ్సిడీ వేరుశనగ కాయలు సద్వినియోగం చేసుకోవాలి.

● **లక్కిరెడ్డిపల్లి మండలం ఇంచార్జ్ యనమల మదనమోహన్**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 18**



లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నెపాడు మరియు కస్తూరి రాజు గారి గ్రామలలో ఆర్ బి కే నందు సుబ్సిడీ వేరుశనగ కాయలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యనుమల మదన్ మోహన్ మాట్లాడుతూ ఖరీఫ్ కోసం రైతులుకు 50% సబ్సిడీ తో వేరుశనగ కాయలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలిపారు. రానున్న ఖరీఫ్ కోసం వేరుశెనగ గింజలను సిద్ధం చేసుకోవాలని రైతులకు తెలిపారు. మన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మరియు వారి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి రైతులు కావాల్సినటువంటి కందులు, ఉలవలు, అలసందలు, ఆముదాలు మొదలైనటువంటి విత్తనాలు అవసరం ఉన్న మేరకు సకాలంలో రైతులకు అందేలా వారి సహకారంతో రైతులకు పంపిణీ చేస్తాం అని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనకాయలు సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలోనే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతులకు 20 వేల రూపాయల నగదును నేరుగా రైతులకు వారి అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాజ కుమారితో పాటు డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, జయ రాములు, ధర్మ రాజు, పీరయ్య, ఓబులేసు సి ఎల్ రాజు, నాగేంద్ర రాజు, జనార్ధన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సిద్ధక వెంకట్రాం రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పేద విద్యార్థుల చదువులకు ఒక వరం.

● **లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనమల మదన్ మోహన్**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 18**



పేద విద్యార్థులు ఉన్నత విద్య ను అభ్యసించేటందుకు తల్లికి వందనం ఒక వరం లాంటిదని యనమల మదన్మోహన్ తెలియజేశారు. రాష్ట్రమంతటా తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలు అవుతున్న సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి మరియు మన రాష్ట్ర రవాణా, యువజన%ం% క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి భారీ కేక్ కటింగ్ చేసి విద్యార్థుల తల్లిదండ్రులతో సంబరాలు జరిపారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులుకు నాణ్యమైన విద్య అభ్యసించేటందుకు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకి వారి తల్లుల ఖాతాలో నిధులు జమ చేయడం జరిగిందని తెలిపారు. తల్లిని గౌరవించడం కుటుంబానికి మాత్రమే కాదని.. సమాజానికి పునాది ఈ బావనతో తల్లికి వందనం చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించారని పేద విద్యార్థులు కల్లలు సహకారం చేసేందుకు తల్లికి వందనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మన రాష్ట్ర రవాణా, యువజన %ం%క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గ్రామాల నుంచి విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారని పేద విద్యార్థుల కోసం వారు శ్రీ మండిపల్లి నాగిరెడ్డి మెమరీయల్ ట్రస్ట్ ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్, దేవానంద్ రెడ్డి, దేవేంద్రారెడ్డి, సిద్దక వెంకట్రాం రెడ్డి, జయ రాములు, ధర్మరాజు, ఓబులేసు, నాగేంద్ర రాజు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు కె.వి.యన్. ప్రభు కుమార్ , డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు) ,

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూన్ 18**



.ఆవులయ్యలి వారి ఆదేశాలు ప్రకారం ఇస్తఫ్ ఎస్ జి.పాండు రంగారావు , ఇస్తఫ్ సి.ఐ. ఆర్.సత్యవతి , ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి.ఐ ఫణి కుమార్ చింతలపూడి సి.ఐ పి.అశోక్ భీమడోలు ఎస్ .ఐ. రామస్వామి మరియు సిబ్బంది సంయుక్తంగా చింతలపూడి స్టేషన్ పరదిలో , చింతలపూడి మండలం లోనీ దేశవరం గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా కనిపేడ రవి కుమార్ కు సంబంధించిన (800) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, అతని వద్ద నుండి (5) లీటర్లు నాటు సారాయి ను , (20) కాగ్స్ బెల్లం ను స్వాధీన పరచుకొని , అతనికి బెల్లం సరఫరా చేసిన వ్యక్తి చింతలపూడి కుమార్ ట్రేడర్స్ కిరాణా షాపు యజమాని అయిన జల్దు పార్థ శేషగిరి రావు ఇరువురు పై కేసు నమోదు చేసి , మరియు నాటు సారాను ప్రగడవరం గ్రామము నకు చెందిన కోనేకల్ల ప్రసాద్ వ్యక్తి కు సరఫరా చేస్తున్నట్టుగా విచారణ లో తేలగా , సదరు వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది! అలాగే చింతలపూడి మండలం , నాగిరెడ్డిగూడెం గ్రామము లో సభవతు పద్మ కు సంబంధించిన (100) లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి , ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది! ఈ కార్యక్రమంలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు, అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# జగన్ అంటే నమ్మకం. చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ

**గోకవరం. జనసముద్రంన్యూస్ జూన్ 18**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటే రాష్ట్ర ప్రజలకు ఓ నమ్మకం -చంద్రబాబు అంటే మోసం అని ప్రజలు విశ్వసిస్తున్నారని గోకవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు అన్నారు. మంగళవారం గోకవరంలో మాజీ సొసైటీ అధ్యక్షులు దాసరి చినబాబు స్వగృహం వద్ద మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం ఆదేశాలతో వైసీపీ మండల అధ్యక్షులు పాటి రాంబాబు అధ్యక్షతన జగన్ అంటే నమ్మకం- బాబు అంటే మోసం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపొందడమే లక్ష్యంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలనుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేసి సుభిక్షమైన పాలన అందించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సాధించిన అభివృద్ధి విజయాలను ఓ పుస్తకంగా పొందపరిచి ఆవిష్కరించారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష సభ్యులపై కక్ష సాధింపులుపై ఉన్న దృష్టి ప్రభుత్వానికి అభివృద్ధిపై లేదని పేర్కొన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైసీపీ నాయకులపై కక్ష సాధింపులు. కేసులు బనాయింపులు చేయడం సరికాదన్నారు. నేటికి ప్రజల్లో జగన్ కున్న ఆదరణ కూటమి ప్రభుత్వం ఓర్వలేక పోతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు అందరం కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాసరి చినబాబు, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, లీగల్ అడ్వైజర్ గుల్లా ఏడుకొండలు, సుంకర రమణ, సమ్మెట మోహన్, బ్యాల అబ్బులు,మడికి మైనర్ బాబు, గోకడ చిట్టిబాబు, అంబటి అబ్రహం, పి.సత్యానందం, తుర్రం సత్యవతి, కె సుమంగళి, ఎస్. మురళి జి.రామకృష్ణ ,సత్తిబాబు, అర్జున్, అధికారి బుజ్జి,బి. చిన్న అచ్చిరాజు, తి ఇనకోటి సూర్యారావు, చిట్టిబాబు, అధిక సంఖ్యలో కార్యకర్తలు

# విద్యార్థులకు బ్యాగ్ లు పుస్తకాలు లు షూ లు పంపిణీ చేసిన చైర్మన్ రత్నాజీ





**గోకవరం జన సముద్రం న్యూస్ జూన్ 18**

గోకవరం శ్రీ దాసరి చిన్న ధర్మరాజు హై స్కూల్ నందు స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం విద్యార్థులకు పంపించిన స్కూల్ బ్యాగ్స్ మరియు బుక్స్ ,షూస్ ని 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు విద్యార్థులకి హై స్కూల్ నందు విద్యా కమిటి చైర్మన్ బీరం.రత్నాజీ రావు మరియు కో ఆప్షన్ నెంబర్ చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు హాజరు కాగా ,స్కూల్ అధ్యాపక బృందం మరియు విద్యా కమిటీ డైరెక్టర్లు అందరి సమక్షంలో కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ విషయము పై విద్య కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులందరికీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర లోగోతో కూడినస్కూల్ బ్యాగులు అందించడం జరిగిందని, మరియు టెస్ట్ బుక్స్ ల్లో మార్పులు చేయడం ద్వారా విద్యార్థులకు బుక్స్ బరువు తగ్గించే ప్రయత్నం చేశారని, మరియు నాణ్యమైన షూస్ ఇచ్చారని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి.

**పుల్లల చెరువు,జూన్ 18 జనసముద్రం న్యూస్.**



ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి వి.గోపికృష్ణ అన్నారు.మండలంలోని ఐటివరం, మానేపల్లి గ్రామాల్లో.ని రైతు సేవాకేంద్రంవద్ద పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామసభ నిర్వహించారు.ఎస్ సందర్బంగా గోపికృష్ణ మాట్లాడుతూ,ఈ నెల 20 వతేదీన అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ ఇష్టాల్మెంట్ ను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు.అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులై కూడా లబ్ధిదారుల జాబితాలో పేరు రాని రైతులకు మరలా దరఖాస్తు చేయడం కొరకు త్వరలో రైతుసేవా కేంద్ర సిబ్బంది ద్వారా కొత్తగా అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో కోటేశ్వరరావు నాయక్,ఆర్ ఎస్ కె సిబ్బంది కొందానాయక్,వసంత రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# భారత్ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ప్రధానినరేంద్ర మోడీ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 18:**





భారతదేశ కీర్తిని నరేంద్ర మోడీ విశ్వవ్యాప్తం చేశారని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ అన్నారు భారతీయ జనతా పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు అధ్యక్షతన మంగళవారం ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి గ్రామంలో ప్రధానమంత్రి 11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగినది ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని కేంద్రంలో ఉన్నటువంటి మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు ప్రపంచ దేశాల్లో భారత దేశ గౌరవాన్ని ఆయన ఇనుమడింపజేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం ఢిల్లీ నుంచి గ్రామస్థాయి వరకు అనేక రకాల సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నటువంటి విషయాన్ని తెలియజేశారు ముఖ్యంగా మహిళలకు డ్వాక్రా గ్రూపులు ద్వారా ప్రధానమంత్రి గారు లకపతి అనే ఒక పథకం కింద ప్రతి ఒక్కడ్వాక్రా మహిళ ఈ దేశంలో ఒక లక్షాధికారి కావాలి అనే ఉద్దేశం ప్రధాని దన్నారు మీ వాళ్ళు ఎవరైనా కూడా ఏమైనా ఒక వ్యాపారము ఒక చిన్న కుటీర పరిశ్రమ చేయాలనుకున్న ఒక ఆటో ఏమైనా కొనాలనుకున్నా కూడా మీకు మీ డ్వాక్రా గ్రూపుల ద్వారా మీకు లోన్లు కూడా అందించడం జరుగుతుంది ఇటువంటివి అనేక పథకాలుఅమలు చేస్తున్నారు రైతు భరోసా ఇ స్తున్నాము మీకు రైతు భరోసా రెండు విధాలు వస్తుంది సెంట్రల్ గవర్నమెంట్ కేంద్ర ప్రభుత్వం మీకు 6000 రూపాయలు ఇస్తున్నారు ఈ కార్యక్రమంలో కార్యక్రమాలకు కన్వీనర్ చీర్ల శ్రీనివాస్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ అసెంబ్లీ కన్వీనర్ రామ్ జగదీష్ స్వామి రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మృగరాజు రమణయ్య రాజంపేట పట్టణ అధ్యక్షులు రమణయ్య సీనియర్ బిజెపి నాయకులు వెంకట రామరాజు ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ వెంకటపతి తదితరులు పాల్గొన్నారు సభలో మహిళలు అత్యధికంగా పాల్గొనడం పట్ల జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ ను అభినందించారు పార్టీ ఇంకా కృషి చేయాలని మండలంలో ఆయన తెలియజేశారు

# భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత సంకల్ప కార్యక్రమంలో పాల్గొనడం మనందరి భాగ్యం

● **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు - వెంకటలక్ష్మి**

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది**



జీలుగుమిల్లి వికాసి భారత సంకల్ప కార్యక్రమంలో మనమందరం పాల్గొనడం మనందరి భాగ్యం అని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు వెంకటలక్ష్మి అన్నారు. జీలుగుమిల్లి మండలం భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమాన్ని జీలుగుమిల్లి మండలం దర్భగూడెం నిర్వహించారు. భారతదేశ ప్రధాని సరాసరి పదకొండు సంవత్సరాలు పరిపాలించడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలు తో లిఖించేదనిదని ఆమె అన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిలబెట్టిన ఘనత మోడీకి దక్కుతుందని ఆమె అన్నారు. కరోనా టైంలో, పాకిస్తానికి తగిన గుణపాఠం చెప్పడంలోనూ, ప్రపంచ దేశాలలో భారత దేశ పతాకాన్ని ఎగరవేయడంలోనూ భారత ప్రధాని మోడీని మించిన వారు మరొకరు లేరని ఆమె అన్నారు. కాశ్మీర్లో జరిగిన సంఘటన గుర్తు చేస్తూ ఆపరేషన్ సింధూర్ ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగించిందని ఆమె అన్నారు. శత్రు దేశాలకు వెన్నులో వణుకు పుట్టిందని ఆమె అన్నారు. కార్యక్రమానికి హాజరైన వారిని దర్భగూడెం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్ సభకు హాజరైన వారిని తీసుకొని వెళ్ళిపోవడం పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. గ్రామ గ్రామాన వికసి భారత్ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పుంటే, జీలుగుమిల్లి మండలంలోని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చోచనీయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా నాయకులు వేమూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం గురించి అనేక విషయాలు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, బిజెపి మండల మాజీ అధ్యక్షులు కే ఎల్ ఎం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు రాలు కేతిరెడ్డి రాజకుమారి, బిజెపి మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ గట్టునుంటావా లేక ఆ గట్టునుంటావా

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ద్వారకాతిరుమల 17 జూన్.**





గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం కొమ్మర గ్రామంలో ఈ మధ్య వైసీపీ పార్టీ నుంచి టిడిపి లోకి వైసిపి నాయకుడు, కార్యకర్తలతో టిడిపి పార్టీ లోకి చెరడం జరిగింది, కావున హుటాహుటిన కొమ్మర గ్రామం లో ప్రత్యక్షం అయినా మాజీ హెూం మినిస్టర్ తానేటి వనిత. ఈ కార్యక్రమంలో తానేటి వనితా, మాట్లాడుతూ వైసిపి నాయకులకు,కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది,ఎవ్వరు అధైర్య పడవలసిన అవసరం లేదు మీకు నేనున్నాను, అని పార్టీ నాయకులకు,కార్యకర్తలకు భరోస కల్పించారు. తరువాత వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ ద్వారకాతిరుమల మండల అధ్యక్షులు ప్రతాపనేని వాసు, ద్వారకాతిరుమల టౌన్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, దాకారపు బంగారమ్మ, తాండ్ర రమేష్, మానుకొండ సుబ్బారావు, ఎంపిటిసి మానుకొండ కన్నయ్య, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పెడన టి డి పి కార్యాలయం నందు సంస్థ గత ఎన్నికల సందర్భంగా చర్చ

(జనసముద్రం న్యూస్ పెడన )జూన్18

పెడననియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సంస్థా గత ఎన్నికలు సందర్భంగా పెడన నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది .

సదరుసమావేశంనందుసత్యనారాయణమాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు పెడన నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ తెలుగుదేశం పార్టీగ్రామ కమిటీ లు , బుత్ కన్వీనర్ , కో- కన్వేనర్, క్లస్టర్ కన్వీనర్ ,క్లస్టర్ కో- కన్వీనర్ అలాగే అనుబంధ సంస్థ కమిటీలన్ని కూడా ఏర్పాటు



చేసి త్వరితగిన పూర్తి చేయాలనీ ఆదేశించ డం జరిగింది.. .మండల పరిశీలకులు గా వచ్చినవారు ప్రతి గ్రామంలో టీడీపీ లీడర్స్ తో మరియు కార్య కర్తలతో సదరు సమావేశం ఏర్పాటుచేసి అన్ని కమిటీ లు పూర్తి చేయాలి అని గోపు సత్యనారాయణ వ్యక్తం చేశారు..ఈ సమావేశంలో పెడన మండల పార్టీ ప్రెసిడెంట్ శలపాటి వీర ప్రసాద్ , గూడూరు మండల పార్టీ ప్రెసిడెంట్ పోతన లక్ష్మీ నరసింహ స్వామి , పెడన టౌన్ పార్టీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీర బాబు , కృత్తివెన్ను మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు, బంటుమిల్లి మండల పరిశీలకులు కొల్లూరి వెంకటేస్వరావు , గూడూరు మండల పరిశీలకులు ఇనమపూడి భానుప్రకాష్, కృతివెన్ను మండల పరిశీలకులు శౌంరి శివ ప్రసాద్ , పెడన మండల పరిశీలకులు మాచివరపు ఆదినారాయణ, పెడన పట్టణ పరిశీలకులు తలశిల స్వర్ణలత , పెడన జడ్పీటీసీ సభ్యులు అర్జా వెంకట నగేష్,బంటుమిల్లి మండల DCచైర్మన్ బొర్రా కాశి మొదలగు వారు పాల్గొన్నారు.

# డిఎల్ పిఓ రజావుల్ల ను సత్కరించిన పంచాయతీ కార్యదర్శులు

(జనసముద్రం న్యూస్ పెడన)జూన్18

బదిలీల్లో భాగంగా ఈ ప్రాంతానికి డిఎల్పిఓగా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న ఎండి రజావుల్లా ను గూడూరు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మంగళవారం నాడు ఘనంగా సత్కరించారు. గతంలో ఆయన నియోజకవర్గంలోని బంటుమిల్లి గూడూరు మండలాల్లో ఈఓపిఆర్డిగా పనిచేశారు.

ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో జంగారెడ్డిగూడెం నుంచి ఇక్కడకు డిఎల్పిఓగా వచ్చారు. ఆయన కార్యాలయంలో వీరు కలిసి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు డొక్కు పాండురంగారావు ఎం.వి భాస్కరరావు కె రాజశేఖర్



పుప్పాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు నాలుగవ తరగతి విద్యార్థుల ఎంపిక ప్రక్రియ

- మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ
- హకీంపేట్ కరీంనగర్ అదిలాబాదులో ఉన్న క్రీడా పాఠశాలలు

జనసముద్రం న్యూస్ జూన్ 18,ఎల్కతుర్తి మండలం.

2025-26 సంవత్సరానికి గాను 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని విద్యార్థుల ఎంపిక గురించి మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ ఒక ప్రకటనలో ఈ విధంగా తెలియజేశారు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

మూడు అంచెల్లో ఎంపిక ప్రక్రియ హకీంపేట్, కరీంనగర్, అదిలాబాదులో ఉన్న క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుంది 16 జూన్ నుండి 19 జూన్ వరకు మండల స్థాయి ఎంపిక, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయిలో 23 జూన్ నుండి 26 జూన్ వరకు అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జులై 1 నుండి జూలై 5 వరకు ఎంపిక జరుగుతుంది హకీంపేటలో బాలులకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు, కరీంనగర్ లో బాలలకు 20 సీట్లు, బాలికలకు 20



సీట్లు, అదేవిధంగా అదిలాబాదులో బాలురకు 20 సీట్లు, బాలికలు 20 సీట్లు, మొత్తం 120 సీట్లకు ఈ ఎంపిక జరుగుతుంది.

30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఎనిమిది వందల మీటర్ల రన్, 6 ఐ 10 మీటర్ల సెటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు, మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారు. వయసు ధ్రువీకరణ పోస్టర్ బోన్ నార్మల్ లేడీస్ లో మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. తేదీ 01-09- 2016 నుండి 30-08- 2017 మధ్యన జన్మించి 8 నుండి 9 సంవత్సరాలు వయసు కలిగిన వారు ఈ పోటీలకు అర్హులు. తేదీ 07-06- 2025 నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది, విద్యార్థినీ విద్యార్థులు తమ మొబైల్నెంబర్నుండికానీ,tgss.telangana.gov.in a లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చును, అదేవిధంగా ఈ ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం కొరకు ఒక ప్రత్యేక క్యూఆర్ కోడ్ కూడా రూపొందించి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరిగింది. మరింత సమాచారం కొరకు పరీక్షలు నిర్వహించే తేదీ ప్రదేశము మరియు ఇతర వివరాలకు జిల్లా క్రీడా మరియు యువజన శాఖ అధికారిని సంప్రదించవచ్చును. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి కావున మండల స్థాయి విద్యార్థులు పోటీలు తేదీ 20-06-2025 శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి కార్మెల్ కాన్వెంట్హై స్కూల్ మైదానంలో నిర్వహించబడును. ప్రధానోపాధ్యాయులు ఆసక్తిగల నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బోనఫైడ్ (స్టడీ డేట్ అఫ్ బర్త్) సర్టిఫికెట్స్ ను జారీ కర్నే మండల ఎంపిక క్రీడలకు పంపించగలరని తెలియజేయునైనది. ఇట్టి అవకాశంనుతల్లిదండ్రులుఉపయోగించుకోవాల్సింది గా మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ తెలిపారు

ఈసమావేశంలోమండల వ్యాయామ ఉపాధ్యాయులు రాముడు, ప్రేమ్ ప్రసాద్, తిరుపతి, శ్రీకాంత్, ఉదయ్, ఉషారాణి పాల్గొన్నారు

# శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా.గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్

## అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు





జగిత్యాల జూన్ 17 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి జిల్లా స్టాఫర్

జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం లోని చిన్న మెట్పల్లి గ్రామంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని తల్లిని దర్శించుకుని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు,మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ డా.గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్

ఈ కార్యక్రమంలో కోరుట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మరియు ప్రధాన కార్యదర్శి తుపాకుల ప్రకాష్ గౌడ్,రాజేశం గౌడ్,పోతవేని శేఖర్ గౌడ్,చిన్న మెట్ పెల్లి గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి సత్యం గౌడ్, మోత్కూరి సురేష్, ఆకుల రాజు,కెడిసిసి చైర్మన్ బండి భూమయ్య,పడాల మారుతి గౌడ్,మరి పెల్లి ప్రతాప్,మరి పెల్లి విజయ్ గౌడ్,గడ్డం ఎస్ గౌడ్, గడ్డం నరేష్ గౌడ్,బండి ఆనందం,గడ్డం నరేష్ గౌడ్ ఈ కార్యక్రమం లో పాల్గొన గౌడ సంఘం సభ్యులను శాలువలతో సన్మానించారు.

# బిసి రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి లేదంటే బీసీ సంఘం ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాన్ని చేపడతాం

- నెల 18న బీసీ రిజర్వేషన్ సాధన కోసం మహాధర్నా
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ.

( జనసముద్రం న్యూస్.
ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తూ, జీవో జారీ చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ను ఆమోదింప చేయడం హర్షనియమే కానీ, బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా మీనమేషాలు లెక్కించినాకూడారాష్ట్రప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల బీసీలందరికీ పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయన్నారు. రిజర్వేషన్



బిల్లును కేంద్ర ప్రభుత్వం పై నెట్టేసి, బీసీలకు మొండి 'చేయి ' చూపించి, స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందని, ఇది సరికాదని పేర్కొన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి, బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేయాలని, లేదంటే స్థానిక ఎన్నికలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు చట్టబద్ధత కోసం యుద్ధ ప్రాతిపదికన కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, కేంద్రం కూడా సానుకూలంగా స్పందించి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధన కోసం నెల 18న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టనున్నట్లు, బీసీ సంక్షేమ సంఘం నా యకులు, బీసీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహా ధర్నా ను విజయవంతం చేయాలని లక్ష్మీనారాయణ వెల్లడించారు.

బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బీసీసంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజ, నాయకులు రాపర్తి రవి, బొమ్మిడి నరేష్ కుమార్, అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బండపెల్లి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా
(జూన్.18)జనసముద్రం న్యూస్

గుండాల మండలం వెల్మాజల గ్రామంలో ఆప్తుడు, శ్రేయోభిలాషి నల్లతీగ రామకృష్ణ ఎల్ఐసి భువనగిరి క్లబ్ మెంబెర్ మాతృమూర్తి నల్లతీగ. లక్ష్మినర్సమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించినఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ రెడ్డి మాజీ జెడ్పీటీసీ,మాజీ సర్పంచ్లు బాలకృష్ణ ,ప్రసాద్,
నాగరాజు,,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 18

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడాలో ఇరవైరెండు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్. ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రాజేందర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ కాలనీవాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 18

కూకట్పల్లి పరిధిలో ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్లో.హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ (బ్యాక్ సైడ్ మానసరోవర్ హైట్స్) 9వ తేదీ కూకట్పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో...కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పరిచి డివిజన్లోని అందరి సమస్యలను తెలుసుకున్నారు

ఆ కార్యక్రమంలో హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వారికి ఉన్న సమస్యలను .. డ్రైనేజ్ వర్షం నీరు బయటికి వెళ్లడానికి మార్గం ఏర్పాటు ఎలక్ట్రికల్స్ స్తంభాలు మరియు లోవోల్టేజ్ కుక్కల షెడ్డును తొలగించాలని

కాలనీలోని డంపింగ్ వ్యర్థాలను ఖాళీ చేయించాలని వాటి వల్ల వాసన చిన్నపిల్లలకు



జరాలు వస్తున్నాయని త్వరగా షెడ్డును ఖాళీ చేయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి మరియు ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ కి తెలియజేశారు.. ఎమ్మెల్యే ఆదేశం మేరకు ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ

హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సమస్యలనుతెలుపుటకుఅన్నివిభాగాలఅధికారులతో.

ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏ ఈ
ఆశ డి ఈ అఖిల్ గారు వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ కరెంట్ డిపార్ట్మెంట్ లైన్మెన్ స్ట్రీట్ లైట్ కృష్ణ టౌన్ ప్లానింగ్ సచిన్ నవీన్ జిహెచ్ఎంసి జవాన్ రాజు వారితో హనుమాన్ నగర్ లో మరొకసారి పాదయాత్ర చేసి వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ హరినాథ్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్ ఖదీర్ బాయ్ బుర్రి యాదగిరి శ్యామ్ మోహన్ మక్కల మహేష్..

అధ్యక్షుడు పోచయ్య సెక్రెటరీ రెబ్బల రవి నరసింహ టెంపుల్ రాజు జాంగిర్ మల్లేష్ రమేష్ గౌడ్ సంపత్ కుమార్రమేష్ మహిళలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు పథకాలు వేరైనా పైరవీలు చేసేది మాత్రం వాళ్లే.

జనసముద్రం న్యూస్ జూన్ 18
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

తెలంగాణలోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన పిమ్మట సంక్షేమ పథకా లు అమలు చేయు నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన సదస్సులు, గ్రామ సభలు అధికారికంగా నిర్వహించారు. ఆ సమావేశాలకు హాజరైన ప్రజలు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, సబ్సిడీ రేటుకు గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు మొదలగు సంక్షేమ పథకాల కోసం బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారు పైన తెలిపిన పథకాలు పొందడం కొరకు దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. తాము దరఖాస్తు చేసుకున్న పథకాలు తమకు శాంక్షన్ అయ్యాయో లేవో అని భద్రాచలం పట్టణంలో గ్రామ పంచాయితీ ఆఫీస్ కు వచ్చితమసంగతిఏమిటనిఅధికారులను అడుగుతున్నారు. ప్రజాపాలన సభ లో ఇచ్చిన దరఖాస్తు రసీదులు, ఆధార్ కార్డులు పంచాయితీ ఆఫీసులో సంబంధిత అధికారులకు చూపిస్తూ శాంక్షన్ అయిన వారు సంతోషిస్తుండగా ఈ విడత మీకు రాలేదని కొందరికి చెప్పడంతో వారు తీవ్ర అసంతృప్తి చెందుతున్నారు. ఎల్ 1 ఎల్ 2 ఎల్ 3 పేరుతో ఎల్ వన్ వారికి ఈ సంవత్సరం ఎల్ టువారికి2026 లో ఇతరులకు 2027,2028లోశాంక్షన్అయితాయనితెలియజేస్తుండ దంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు నిరాశగా ఇళ్లదారి పడుతున్నారు. గత ప్రభుత్వంలో తమ పలుకుబడితో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించిన పైరవి కారులే ప్రభుత్వం మారినా మళ్లీ వాళ్లే పైరవీలు చేస్తుండడంతో ఏ పార్టీల దగ్గరకు వెళ్లా లో తెలియని ప్రజలు ఒకటికి నాలుగు సార్లు ఆఫీసులచుట్టూ తిరుగుతూ ఆశగా ఎదురు చూస్తున్నారు.

పంచాయతి ఎన్నికలు వస్తున్న ఈ సమయంలో అయినా తమకు న్యాయం జరుగుతుందని ఎదురుచూస్తున్నారు. నిజమైన లబ్ధిదారులకు పథకాలు పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా బాలిక విద్యాదినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ జూన్ 18

కొత్తగూడ మండలం దొరవారి వేంపల్లి పాఠశాలలో ఘనంగాబాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ..ఈ కార్యక్రమంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించారు .పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సువర్ణపాక కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా బడిబాట కార్యక్రమాలు జరుగుతున్నాయని అందులో భాగంగా ఈ రోజున బాలిక విద్యా దినోత్సవం పాఠశాలలో నిర్వహించడం జరిగిందని చెప్పారు.. అలాగే బాలికల సాధికారిత, సమానత్వం సాధన దిశగా జరిగే కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని , బాలికల రక్షణను మనందరి బాధ్యతగా భావించాలన్నారు. సామాజిక, ఆర్థిక, ఆరోగ్యపరంగా, విద్యాపరంగా బలికలు ఉన్నతికోసం కేంద్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఈకార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు అండం కృష్ణారెడ్డి అంగన్వాడి టీచర్ భారతి , గ్రామ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు



fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# అసత్య ఆరోపణలు మానుకోవాలి
## -కాంగ్రెస్ యువ నాయకుడు బూడిద నాగరాజు



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.18) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:**
ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణను చూసి ఓర్వలేక కొంత మంది రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని,వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బూడిద నాగరాజు అన్నారు.మంగళవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ అసత్య ప్రచారాలతో ఎమ్మెల్యేపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని,అలాంటివారిపైచట్టపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు.వ్యక్తిగతమైన దూషణాలు,నిరాదరణమైన ఆరోపణలు మానుకోవాలన్నారు.ఎమ్మెల్యే అయిలయ్య నిత్యం ప్రజల్లో ఉండి పని చేస్తున్నారని,ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తారన్నారు.
బడుగు,బలహీనవర్గాల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న బీసీ ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం మాను కోవాలని,లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.
మా నాయకుని పై నిందలు వేస్తే ఊరుకోమని తెలిపారు.

# కరీంనగర్ కలెక్టర్‌కు సీఎం ప్రశంసలు
## ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్రచికిత్స ప్రజల్లో విశ్వాసానికి ఆదర్శంగా నిలిచిన కలెక్టర్ పమేలా.



**( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**
కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ వైద్య సేవలపై నమ్మకంతో స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శ్వాస సంబంధిత సమస్యలపై శస్త్రచికిత్స చేయించుకొని ఆదర్శంగా నిలిచారు. ఆమె ఈ చర్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు.తీవ్ర తలనొప్పి, సైనస్ వంటి సమస్యలతో బాధపడుతున్న కలెక్టర్ ఆదివారం ఆసుపత్రిలో చేరారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల అనంతరం ఎముక పెరుగుదల గుర్తించడంతో, అవసరమైన శస్త్రచికిత్సను ఈ ఎన్ టి సర్జన్ల బృందం విజయవంతంగా నిర్వహించింది. ఇందులో ఎండోస్కోపిక్ నాసల్ సర్జరీ, సెప్టోప్లాస్టీ శస్త్రచికిత్సలు చేశారు. నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారు.
నమ్మకాన్ని కలిగించిన కలెక్టర్ పమేలా సత్పతికి అభినందనలు. ఆమె చర్య ప్రజా వైద్య వ్యవస్థపై విశ్వాసం పెంపొందించేందుకు మార్గదర్శకంగా నిలుస్తుంది,అని పేర్కొన్నారు.ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా కలెక్టర్ చర్యను ప్రశంసించారు.
అంతేకాదు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, అంగన్‌వాడీల ప్రగతిలో గతంలోనూ ఆమె విశేష కృషి చేశారు.
ఈ ఘటన ప్రభుత్వ ఆసుపత్రులపై సామాన్య ప్రజల్లో నమ్మకాన్ని బలపరిచే దిశగా మైలురాయిగా అభివర్ణించబడుతోంది.

# కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**జనసముద్రం న్యూస్ రామకృష్ణాపూర్ జూన్ 18**
రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్,లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల వారు సంయుక్తంగా నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ లో భాగంగా పట్టణంలోని శ్రీలక్ష్మీ గణేష్ మండపం వద్ద ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించారు.డిస్ట్రిక్ట్ ఐ క్యాంప్ ఛైర్మెన్ మోదుంపురం వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో వైద్యులు సుగుణాకర్ రెడ్డి,లత 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమైన 35 మందిని ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత భోజన సౌకర్యం కల్పించి ఈ 30న రేకుర్తి ఆస్పత్రికి తరలించి శాస్త్ర చికిత్స చేయిస్తామని రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల రాజేష్ కన్నా తెలిపారు.
ఈ. కార్యక్రమంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి పాకాల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి ఆడెపు లక్ష్మణ్ కోశాధికారి,ప్రోగ్రాం ఛైర్పర్సన్ కిష్టయ్య, జెడ్పీ మంద వేణుగోపాల్,పిజెడ్పీ ఆడెపు తిరుపతి, పిఆర్పి కంభగోని సుదర్శన్,సభ్యులు సత్యనారాయణ,వెంకటేశం,దేవేందర్,రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు



**( జనసముద్రం న్యూస్. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**
కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు.లంచం డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఏఈ శరత్, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్.
వెహికల్ బిల్లు చెల్లింపు విషయంలో 8 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు నగదు సీజ్, ఇద్దరు అరెస్టు.

# హనుమంతు పెద్దమ్మ గారు పరమపదించినందుకు
## టీపీసీసీ సభ్యుడు వేణుధర్ రెడ్డి సంతాపం

**జనసముద్రం న్యూస్ - దేవరకొండ, జూన్ 18**
దేవరకొండ పట్టణానికి చెందిన స్వర్గీయ హనుమంతు చంద్రన్న గారి భార్య హనుమంతు పెద్దమ్మ గారు ఈరోజు ఉదయం 7:30 నిమిషాలకు కన్నుమూశారు. ఈసందర్భంగా ఆమెఆత్మకుశాంతిచేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూడాక్టర్‌వేణుధర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జానూ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ యూనుస్, ఉమామహేష్, ముషీని అంజన్, నక్క వెంకటేష్, గోపాల్ రావ్,సైదులు, గెలవైయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి కమిషనర్‌తో ముఖ్యమైన అంశాలపై
## చర్చించిన కార్పొరేటర్ శ్రావణ్



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 18**
జిహెచ్ఎంసిలోని అనేక ముఖ్యమైన అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. మరీ ముఖ్యంగా నగరంలో "రోహిగాస్" చట్టబద్ధం చేయబడుతున్న జనన & మరణ ధృవీకరణ పత్రాల కుంభకోణంపై రాష్ట్ర విజిలెన్స్ విచారణను డిమాండ్ చేసాము.వీటితో పాటు దోమలు, నీటి పనులతో సమన్వయం, హెచ్ఎంఏ , సరస్సుల పునరుజ్జీవనం, నీటి సేకరణ, పారిశుధ్యం, వీధిలైట్లు, ఉద్యానవనం, రుతుపవన విపత్తు నిర్వహణ మొదలైన అంశాలపై మేము లోతైన ఆందోళనలను లేవనెత్తాము...
కొన్ని సమస్యలపై వెంటనే చర్యలు తీసుకున్నప్పటికీ, మరికొన్ని సమస్యలపై చర్యల కోసం మేము ఎదురు చూస్తున్నాము.

# మక్తాఅనంతారం గ్రామంలో బునాది గాని కాలువ పనులను అడ్డుకున్న రైతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జూన్.18) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం మక్తాఅనంతారం గ్రామంలో బునాది గాని కాలువ పనులను అడ్డుకున్న రైతులు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ
మా రైతులందరికీ గుంటలలో ఒక ఎకరాల లోపు ఉన్న రైతులం అధికారులకు లిఖితపూర్వకంగా రాసి కూడా ఇచ్చాం.ఎటువంటి సమాధానం రాలేదు.మా రైతులు ఆందోళనకు గురైన పూర్తి సమాచారాన్ని ఇచ్చేదాకా పనులను జరగనివ్వమని తెలిపారు.తాము అందరికీ సహకరిస్తాం అని అన్నారు.గతంలో ల్యాండ్ యాక్టివేషన్ డబ్బులు కొంతమందికి వచ్చాయి.మరి కొంతమందికి రాలేదని ఆరోపించారు.తమ రైతులకు గ్రావిటీ ద్వారా నీళ్లను వదలాలని కోరారు.ల్యాండ్ యాక్టివేషన్ హద్దురాలను నాటి మీ పనులను



చేసుకోండి అని కోరారు.ఇటువంటి కార్యక్రమాలు గ్రామసభ పెట్టి ఉన్నత అధికారులు అందరూ విచ్చేసి రైతులకు తెలిపితే బాగుండేదని అన్నారు.
అదికాకుండావిషయాన్నిఎవరికితెలుపకుండాపనుల నుప్రారంభించినందుకు తమ గ్రామస్తులు,రైతులు అందరం కలిసి పనులను ఆపాలని కోరుతున్నాము. తమకు న్యాయం జరిగేదాకా బునాది గాని కాలువ పనులను జరగకుండా అడ్డుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసులాది శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ బాలబోయిన బసవయ్య, దర్శబోయినరాములు,పడమటిఅంజిరెడ్డి,దాతరబోయిన వెంకటేష్,దర్శబోయిన పెంటయ్య,దర్శబోయిన శ్రీనివాస్,పసులాదిచంద్రశేఖర్,గౌరెల్లిజగన్,శ్యామల మల్లారెడ్డి,గౌరెల్లినరసింహ,గౌరెల్లి వెంకటేష్,పసులాది ఆంజనేయులు,భీమనపల్లిరాములు,జావాజీ బాలయ్య, దర్శబోయినఅక్షయ,బింగిజంగయ్య,గ్యార పెంటయ్య, గ్యార చెన్నయ్య తదితరు రైతులు పాల్గొన్నారు.

# శాతవాహన నగర్ కాలనీలో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కొరకు పరిశీలన కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 18**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన కాలనీ లో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ విజ్ఞప్తి మేరకు, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి సిబ్బంది, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీ వారు నూతన డ్రైనేజ్ పైప్ లైన్ విజ్ఞప్తి మేరకు కాలనీ లో పర్యటించి డ్రైనేజ్ లైన్ పనులను వేగంగా అనుమతులు తీసుకుని త్వరితగతిన పనులు జరిగేలా చూడాలని అధికారులకు చెప్పడం జరిగింది, అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియుమా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం



ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిననాదృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూకాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామనినార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలాప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రియాంక, వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజ్, సూపర్వైజర్ నరేంద్ర, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన చేసిన ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 18**
కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం నాడు పరిశీలించి వార్డు ఆఫీస్ నందుఅధికారులతోసమీక్షసమావేశం నిర్వహించారు. యూసఫ్ నగర్ స్మశాన వాటిక పరిశీలించి మౌలిక సదుపాయాలకి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచనలు చేశారు.
అనంతరంరాజీవ్‌గాంధీ నగర్ ప్రాంతాన్ని పరిశీలించి జరుగుతున్న పైప్ లైన్ పనులు పూర్తి చేసి దానిపై మట్టి వేసి ఎక్కడి కక్కడ చెట్లు వేసి సుందరీకరణ చేసే విధంగా మొక్కలు నాటాలని సూచన చేశారు. వార్డ్ ఆఫీసు నందు జరిగిన అధికారులతో సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులకు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్ ఒకప్పుడు ట్రాఫిక్ సమస్య, వర్షం వస్తే



బురదతో అస్తవ్యస్తంగా ఉండేదని కానీ నేడు ఎక్కడికక్కడ సిసి రోడ్లు నిర్మించుకుని నీటి పైప్లైన్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసుకున్నాం అని అన్నారు.
ఇంకా కొన్ని కొన్ని చోట్ల ఉన్న పెండింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మైసమ్మ చెరువును అత్యంత సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు 66 కోట్ల రూపాయలతో పనులు కూడా చేపట్టామని డ్రైనేజ్ వాటర్ ఎట్టి పరిస్థితుల్లో చెరువుల్లో కలవకుండా పటిష్ట ప్రణాళికలు చేపట్టామని తెలిపారు.. సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో కట్ట నిర్మించడం వల్ల అక్కడ నీరు నిలవకుండా ఉంటుందని వర్షాలు వచ్చినా కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు . బి ఆర్ ఎస్ ప్రభుత్వ పది ఏళ్ల పాలన సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ మంత్రి కేటీఆర్ సహకారంతో అల్లాపూర్ లో ముస్లిం, హిందూ స్మశాన వాటికలు.. ఎక్కడికక్కడ కమ్యూనిటీ హాల్స్, పార్కులు, ఇండోర్ స్టేడియంలు, సిసి రోడ్లు, నీటి పైప్లైన్లు డ్రైనేజ్ వ్యవస్థను దాదాపు 80% పూర్తి చేసుకోగలిగామని ..ఆనాడు అంత వేగంగా చేసుకోబట్టే ఈరోజు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉందని గుర్తు చేశారు. ఇంకా పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ,అన్ని విభాగాల అధికారులు.. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడమే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్











**- కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ద్వారా బాల్య వివాహాలను నివారించవచ్చు**
**-మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.18)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
శామీర్ పేట్ ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎంపి ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,ఆర్డీవో ఉపేందర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ
ఘట్కేసర్ మున్సిపల్ లో అదేవిధంగా విలీనం అయినా గ్రామాలకి 68 చెక్కులు అందజేశామని తెలంగాణ రాష్ట్రంలోని
నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికల వివాహానికి ఆర్థిక సహాయం అందించడం.
ఈ పథకం ద్వారా,బాలికల చదువుకు,ఆరోగ్యం మరియు ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుంది.
ముఖ్యంగా ఇది బాల్య వివాహాలను నివారించడానికి కూడా ఉపయోగపడుతుంది.ఎందుకంటే
ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండాలి.కళ్యాణలక్ష్మిపథకంమహిళలను సాధి కారికంగా మరియు ఆర్థికంగా స్వతంత్రంగా చేస్తుంది.ఈ పథకం అమలు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పెళ్లి చేసుకోబోతున్న వధువులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి.వధువు తల్లి యొక్క బ్యాంక్ ఖాతాకు ఆర్థిక నిధుల వంటి ప్రోత్సాహకాలు అందించబడతాయి.తద్వారా వధువు వివాహం సజావుగా మరియు ఆస్తి కారణంగా ఎలాంటి ఆటంకం లేకుండా జరుగుతుందని తెలుపుతూ ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,కీసర ఆలయ ధర్మకర్త అమర్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు నాగరాజు,
సహకార బ్యాంకు డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజి రెడ్డి,మాజీ సహకార బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు నర్సింగ్ రావు,సీనియర్ నాయకులు మాధవ రెడ్డి,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,సల్మాన్ మరియు అధికారులు,వివిధ హోదాలో ఉన్ననాయకులు,లబ్ధిదారులుతదితరులు పాల్గొన్నారు.





Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram